కుష్టువ్యాధిని నిర్మూలిద్దాం

ముత్తారం, ఫిబ్రవరి 13: సత్వర చికిత్సతోనే కుష్టు వ్యాధిని నిర్మూలించవచ్చని జిల్లా వైద్యాధికారి అన్నప్రసన్న కుమారి పేర్కొన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధిగ్రస్తులకు బెడ్‌షీట్స్, పండ్లు పంపిణీ చేశారు. ఇక్కడ లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కిరణ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ అమరేందర్‌రావు, డీపీఎంవోలు సువార్త, రమేశ్, దేవిసింగ్ ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి13: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో కుష్టు వ్యాధి నివారణపై పీహెచ్‌ఎన్ భాగ్యలక్ష్మి అవగాహన కల్పించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఏఎన్‌ఎం సరోజన, ఆశ కార్యకర్త శారద ఉన్నారు.

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి13: ప్రజా సమస్యలే ఎజెండాగా నిత్యం సీపీఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలో జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేలా కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. ఇక్కడ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణ శంకర్, జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, కార్యవర్గ సభ్యులు గౌతం గోవర్ధన్, గోసిక మోహన్, కన్నెబోయిన కనకరాజు, తాళ్లపల్లి మల్లయ్య, సునీల్, స్వామి, ఓదెమ్మ ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, Mr. Ranga Harnath, S/o. Ganesh, Age: 37, Occ: Business, H.No. 5-6-14/3, Krishnanagar, NTPC, Jyothinagar, Ramagundam Mandal, Peddapally Dist, All that piece and parcel of RCC Roofed House Bearing G.P. H.No. 5-13 (PTA No-532) to an extent of 200.00 Sq.yards or 167.22 Sq.Metres, along with plinth area of Rcc Roofed House is 400.00 Sq.Feets, situated at Gunturpally Gramapanchayat of Elkalapally Revenue village of Palakurthi Mandal, Dist. Peddapally, Registration Dist Karimnagar, Registration Sub Dist Ramagundam, లో కల ఈ హద్దులు.

NORTH: Open place of Mettu@Ranga Thirupathamma
SOUTH: open place of Mettu Chinna Veera Reddy
EAST: open place of Mettu@Ranga thirupathamma and Way
WEST: open place of Mettu Krishna Reddy

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాన్‌లియంట్ శ్రీరామ్ ఫైనాన్స్, బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వాణిలాపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

GOLD FINANCE

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

బాలల సంరక్షణకు చర్యలు

- జిల్లాను బాలకార్మిక రహితంగా తీర్చిదిద్దాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- అధికారులతో సమీక్షా సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

పెద్దపల్లి, ఫిబ్రవరి 13: జిల్లాలో బాలల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలో జిల్లాను బాల కార్మిక రహితంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బాలల సంరక్షణ చర్యలపై గురువారం కలెక్టరేట్‌లో మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అనాథ పిల్లలు, సెమీ అర్ఫన్ పిల్లలో స్పాన్సర్షిప్‌కు అర్హులైన పిల్లలను గుర్తించి, వారి వివరాలు సేకరించాలన్నారు. గ్రామీణ బాలల పరిరక్షణ కమిటీలకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. బాల్యవివాహాలు, బాల కార్మికులు కనిపిస్తే వెంటనే 1098కి ఫోన్‌చేసి వివరాలు అందించాలని సూచించారు. అనాథ పిల్లలను బాల సదనంలో చేర్పించాలన్నారు. ఇక్కడ జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఉమాదేవి, అధికారులు ఉన్నారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, డబుల్ బెడ్రూం ఇండ్లలో విద్యుత్ సరఫరా పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో విద్యుత్‌శాఖ అధికారులతో సమావేశమై, మాట్లాడారు. ఇప్పటి వరకు 266 అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేశామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 47అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడు రోజుల్లోగా, మారుమూల ప్రాంతాల్లో ఉన్న మరో 26అంగన్‌వాడీ కేంద్రాల్లో వారంలోగా విద్యుత్ సరఫరా కల్పించాలన్నారు. పెద్దపల్లి పట్టణంలోని చందంపల్లి, రాంపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లకు సైతం విద్యుత్ సరఫరా పనులు వారం వ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఎస్ఈ కంకటి మాధవరావు, పెద్దపల్లి, మంథని డీఈలు తిరుపతి, ప్రభాకర్ పాల్గొన్నారు.

డయాలసిస్ యూనిట్‌ను వినియోగించుకోవాలి

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి13: పెద్దపల్లి ప్రభుత్వ ప్రధాన దవాఖాన ప్రాంగణంలో నూతనంగా చేపట్టిన 42పడకల గదుల నిర్మాణ పనులు తుదిదశకు చేరాయని, భవనంలో డయాలసిస్ యూనిట్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గురువారం 42పడకల గదుల పనులను పరిశీలించి, మాట్లాడారు. ప్రజల సౌకర్యార్థం దవాఖాన ప్రాంగణంలో నిర్మించిన 42 పడకల గదుల నిర్మాణ పనులు తుది దశకు చేరాయన్నారు. డయాలసిస్ యూనిట్‌ను వినియోగించుకుని, ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలందించాలని సూచించారు. ఇక్కడ డీసీహెచ్‌ఎస్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మందల వాసుదేవరెడ్డి, తదితరులు ఉన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల పెనాల్టీ రద్దు చేయాలి

రామగిరి, ఫిబ్రవరి 13: సింగరేణి వ్యాప్తంగా నర్సరీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీవో ప్రకారంగా వేతనాలు, సీఎంపీఎఫ్, బోనస్, వైద్యం, చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న డిమాండ్ చేశారు. రామగుండంకు వచ్చిన సంస్థ సీఎండీని గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్ట్ కార్మికుడు ఒక్కరోజు పనికి రాకపోతే అతడు చేసిన వేతనం నుంచి రూ.720రికవరీ చేయడం సరికాదన్నారు. అదేవిధంగా టెండర్ కాల పరిమితి ముగిసిన టెండర్లను సింగరేణి యాజమాన్యం తిరిగి వేయకోవడంతో చాలా మంది కార్మికులు ఉపాధి లేక ఇంటి వద్దనే ఉంటున్నారన్నారు.

రత్నాపూర్‌లో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు

రామగిరి ఫిబ్రవరి 13: రత్నాపూర్ పరిధిలోని మేడిపల్లి శివారులో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రెండు రోజుల క్రితం భూములు తీసుకోవడానికి కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో మంథని ఆర్డీవో భూసేకరణ అధికారి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, కరీంనగర్ జోన్ ప్రతిపాదనలతో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుకు భూసేకరణ చేయాలని నిర్ణయించింది. 61 సర్వే నంబర్లతో 203.31 ఎకరాల భూమి సేకరించనున్నారు. ఈ మేరకు సర్వే నంబర్లు విస్తీర్ణం, రైతుల పేర్లతో కూడిన జాబితాను తహసీల్, ఎంపీడీవో, జీపీ ఆఫీస్‌ల వద్ద నోటీస్‌బోర్డుపై అంటించింది. అభ్యంతరాలుంటే 60రోజుల్లోగా రాతపూర్వకంగా తెలియజేయవచ్చని ప్రకటించింది.

పుట్ట మధూకర్ పరామర్శ

ముత్తారం, ఫిబ్రవరి 13: అడవిశ్రీరాంపూర్‌కు చెందిన నిమ్మతి లింగయ్య గురువారం మృతి చెందగా, ఆయన పార్థివదేహాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సందర్శించి నివాళులర్పించారు. ఇదే గ్రామానికి చెందిన కొలిపాక కనకమ్మ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇక్కడ మాజీ వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్‌రావు, సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు నూనె కుమార్, ఏంఎసీ మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, నాయకులు దుబాసి శ్రీను, నిమ్మతి రమేశ్, చిగురు విద్యాసాగర్ ఉన్నారు.

రుణ సదుపాయాలు వినియోగించుకోవాలి

మంథని, ఫిబ్రవరి 12: రుణ సదుపాయాలను ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్, స్త్రీ నిధి ఆర్ఎం దుర్గాప్రసాద్ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆర్పీలు, సిబ్బందితో కలిసి కొత్త సంఘాల ఏర్పాటుపై గురువారం సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని రేషన్ కార్డు కలిగిఉండి 18ఏండ్లు పైబడిన మహిళలను గుర్తించి స్వశక్తి సంఘాలతో కలిగి ప్రయోజనాలు వివరించాలన్నారు. ఇక్కడ డీఎంసీ సతీశ్ బాబు, మున్సిపల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ బంధం లావణ్య, శ్రీనిధి మేనేజర్ శోభ, తదితరులు ఉన్నారు.

రైల్వే గేటు మాసివేత

పెద్దపల్లి, ఫిబ్రవరి13: పెద్దపల్లి రైల్వే స్టేషన్ నుంచి గౌరెడ్డిపేట రోడ్డు వరకు ఎమర్జెన్సీ రైల్వే ట్రాక్ మరమ్మతుల నేపథ్యంలో గౌరెడ్డిపేట రైల్వే గేటును ఈ నెల 14 నుంచి17వరకు మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం నుంచి సోమవారం వరకురాకపోకలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఎన్టీపీసీకి స్వర్ణశక్తి అవార్డు

అవార్డు అందుకుంటున్న ఎన్టీపీసీ సీజీఎం

జ్యోతినగర్, ఫిబ్రవరి13: రామగుండం ఎన్టీపీసీలో హిందీ భాషను ప్రోత్సహించి అత్యుత్తమ ప్రతిభ కనబరచడంపై రామగుండం ఎన్టీపీసీకి స్వర్ణశక్తి అవార్డు లభించింది. ఈ మేరకు గురువారం చత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో జరిగిన స్వర్ణశక్తి అవార్డుల ప్రదానోత్సవంలో ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్‌సింగ్ చేతులమీదుగా రామగుండం ఎన్టీపీసీ, తెలంగాణ ప్రాజెక్టు సీజీఎం చందన్‌కుమార్ సమంత స్వర్ణ శక్తి అవార్డు (ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ రాజ్‌భాష విభాగం) అందుకున్నారు. ఎన్టీపీసీలో అధికార భాష హిందీని అమలు చేయడంలో కృషి చేసిన ఎజీఎం హెచ్‌ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్, రాజ్‌భాష అధికారి ఆదేశ్‌కుమార్ పాండే, బృందాన్ని సీజీఎం అభినందించారు

పరిశుభ్రత పాటించాలి

సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్, ఫిబ్రవరి 13: చికెన్, మటన్ సెంటర్ల నిర్వాహకులు పరిశుభ్రత పాటించి విక్రయాలు జరుపాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ సూచించారు. మున్సిపల్ పరిధిలోని పలు చికెన్, మటన్ సెంటర్లను గురువారం కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తర్వాత సుల్తానాబాద్ తహసీల్దార్ రాంచందర్‌రావును తహసీల్ ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగ్చుం అందజేసి శుభాకంక్షలు తెలిపారు.

భద్రతతో బొగ్గు ఉత్పత్తి సాధించాలి

రామగిరి ఫిబ్రవరి 13: నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని సింగరేణి సీఎండీ ఎన్ బలరాంనాయక్ సూచించారు. డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్‌వీ సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్, ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఓసీపీ-1, ఓసీపీ-2, అడ్రియాల లాంగ్‌వాల్ గనులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, సేఫ్టీ జనరల్ మేనేజర్ కేహెచ్‌ఎన్ గుప్త, క్వాలిటీ జనరల్ మేనేజర్ డీ బైద్య, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వైవీ రావు, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు హెచ్ వెంకటరమణ, ఎస్‌వోటూ జీఎం జీ రఘుపతి, ఏరియా ఇంజినీర్లు వైవీ శేఖరబాబు, కే యాదయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్లు కే నాగేశ్వరరావు, ఉదయ్ హరిజన్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఓదెల, ఫిబ్రవరి 13: ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం కొమిరె గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 250గజాల ఇంటి స్థలం, ఇల్లు కట్టుకోవడానికి ₹10లక్షలు, ₹25వేల పింఛన్, నామినేటెడ్ పదవులు, బస్సు, రైలులో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేయాలని కోరారు. ఇక్కడ నాయకులు నూనె రాజేశం, నర్సింహారెడ్డి, పురుషోత్తంరెడ్డి, కృష్ణారెడ్డి, సురేశ్, తోట్ల సతీశ్ ఉన్నారు.

అగ్నివీర్ అభ్యర్థులకు సువర్ణావకాశం

రామగిరి ఫిబ్రవరి 13: యువతను అగ్నివీరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఉచిత శిక్షణకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఐ చంద్రకుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సువర్ణావకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎంపీడీవోగా పూర్ణచందర్‌రావు

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి13: కాల్వశ్రీరాంపూర్ ఎంపీడీవోగా పూర్ణచందర్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన రామ్మోహనాచారి పాలకుర్తి మండలానికి బదిలీ కాగా, పాలకుర్తిలో పని చేస్తున్న పూర్ణచందర్‌రావు ఇక్కడికి బదిలీపై వచ్చి, విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

తహసీల్దార్‌ను కలిసిన మాజీ సర్పంచులు

ఓదెల, ఫిబ్రవరి 13: తహసీల్దార్‌గా ఉద్యోగబాధ్యతలు చేపట్టిన సునీతను పలువురు మాజీ సర్పంచులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు ఆళ్ల రాజిరెడ్డి, మాజీ సర్పంచులు గోవిందుల ఎల్లస్వామి, పల్లె ఓదెలు, కల్లెపల్లి సరితారవి, లక్ష్మీవస్త్రంనాయక్, తదితరులు ఉన్నారు.

ఎన్ఎంఎంఎస్ కు విద్యార్థులు ఎంపిక

ముత్తారం, ఫిబ్రవరి 13: కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎంఎంఎస్ జాతీయ స్థాయి ఉపకార వేతనాలకు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న మహర్షి, అక్షిత ఎంపికైనట్లు హెచ్ఎం పద్మాదేవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ఎంఎంఎస్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ సెకండియర్ వరకు ఏటా ₹12వేల ఉపకార వేతనం అందజేస్తారని తెలిపారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను హెచ్ఎం అభినందించారు.

ఇద్దరు వృద్ధుల బలవన్మరణం

ఎలిగేడు/కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 13: జిల్లాలలో వేర్వేరు కారణాలతో ఇద్దరు వృద్ధులు ఆత్మహత్య చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్‌కు చెందిన పొన్నం కనకమ్మ(78) కు మూడేండ్ల నుంచి మతిస్థిమితం సరిగ్గా ఉండడం లేదు. ఈ క్రమంలో గురువారం స్థానిక ఎస్సారెస్పీ కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. కనకమ్మ కొడుకు మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపారు. అలాగే కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాతపల్లికు చెందిన బొజ్జం రాజమ్మ(75) వృద్ధాప్యభారంతో తన పని తాను చేసుకోలేకపోతున్నది. ఈ క్రమంలో ఈ నెల 12న పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు.

సరోజినీనాయుడు జయంతి వేడుకలు

జూలపల్లి, ఫిబ్రవరి 13: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం సరోజినీనాయుడు జయంతి వేడుకలు నిర్వహించారు. ఆంగ్ల భాష ప్రావీణ్యంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఇక్కడ హెచ్ఎం లక్ష్మణ్, ఆంగ్ల బోధకుడు వీరమల్లు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

ధర్మారం.ఫిబ్రవరి13: మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో సరోజినీనాయుడు జయంతిని పురస్కరించుకుని ఆంగ్ల భాష దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్‌రాజ్ కుమార్, ఉపాధ్యాయులు సరోజినీనాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఆంగ్ల వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఇక్కడ ఆంగ్ల ఉపాధ్యాయులు శివరంజని, రాజశేఖర్, తిరుపతిరెడ్డి ఉన్నారు.

గుడుంబా పట్టివేత

ముత్తారం, ఫిబ్రవరి 13: ఖమ్మంపల్లి శివారులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహార్ మండలం అడువాలపల్లికి చెందిన అజ్మీరా సంతోష్ బైక్ తనిఖీ చేయగా వద్ద పది లీటర్ల గుడుంబా దొరికింది. ఈ మేరకు గుడుంబా, బైక్‌ను స్వాధీనం చేసుకుని సంతోష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సరేశ్ తెలిపారు.

సమస్యను పరిష్కరించండి

గోదావరిఖని, ఫిబ్రవరి 13: సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యలను పరిష్కరించాలని బాధితులు కోరారు. గురువారం ఆర్జీ-1 ఓసీపీ 5 ఓపెన్‌కాస్ట్ గేట్ వద్ద సింగరేణి ఎస్అండ్‌పీసీ సిబ్బంది నిలిపివేయగా వారు మాట్లాడారు. తమ సమస్యను సింగరేణి సీఎండీకి విన్నవించడానికి శాంతియుతంగా తరలివచ్చినా.. సీఎండీని కలువడానికి అవకాశం ఇవ్వడంలేదన్నారు. యాజమాన్యం స్పందించి మారుపేర్లలో విజిలెన్స్ పెండింగ్ కేసులను పరిష్కరించి సంస్థలో ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తా

ఎమ్మెల్యే విజయరమణారావును సన్మానిస్తున్న ముస్లింలు

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి13: మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఫారన్ మసీదులో ముస్లింలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లింల కోసం ప్రత్యేకంగా రాఘవపూర్ శివారులోని సర్వే నంబర్ 1072లో ఖబ్రస్తాన్‌కు (స్మాన వాటిక) రెండెకరాల ప్రభుత్వ భూమిని కేటాయించామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఈర్ల స్వరూప, సయ్యద్ మస్రత్, మొయిద్‌బాయ్, మున్నాబాయ్, జావిద్, ఖలీల్, ఇంతియాజ్, నజ్మీన్, సాజిత్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన లక్ష్యంగా కులగణన

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ఫిబ్రవరి 13: రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కులగణన చేపట్టిందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ సంక్షేమం కోసమే 42శాతం రిజర్వేషన్ కేటాయిస్తున్నామని, బీసీలకు ఆర్థిక, సామాజిక న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు.

నిర్దేశిత లక్ష్యసాధనకు కృషి చేయాలి

- సింగరేణి సీఎండీ బలరాంనాయక్
- ఆర్జీ-1, 2లో పర్యటన
- ఉద్యోగులతో ముఖాముఖి

గోదావరిఖని: ముఖాముఖిలో మాట్లాడుతున్న సింగరేణి సీఎండీ బలరాంనాయక్

గోదావరిఖని, ఫిబ్రవరి 13: ఉద్యోగులు తప్పనిసరిగా విధులకు హాజరవుతూ సింగరేణి సంస్థ నిర్దేశిత లక్ష్యసాధనకు కృషి చేయాలని సింగరేణి సీఎండీ బలరాంనాయక్ సూచించారు. గురువారం ఆయన రామగుండం రీజియన్‌లో పర్యటించారు. జీడీకే 11 ఇంక్లైన్, జీడీకే ఓసీపీ 5గనుల ఉద్యోగులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరయ్యారు. నూతన డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన ఎల్‌వీ సూర్యనారాయణ, కే వెంకటేశ్వర్లతో కలిసి మాట్లాడారు. సంస్థ ఉద్యోగులు తమకు కేటాయించిన ఎనిమిది గంటల సమయంలో పూర్తిగా విధులు నిర్వర్తించాలన్నారు. భారీ యంత్రాల వినియోగ సమయాన్ని పెంచాలన్నారు. అలాగే సీఎండీ సూపర్‌వైజర్లు, మైనింగ్ సిబ్బంది, కోల్‌కట్టర్, సపోర్టుమెన్, వివిధ కేటగిరీలో పనిచేస్తున్న ఉద్యోగులతో ముఖాముఖిలో వారికి కావాల్సిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 72మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా ముందుకెళ్లాలని ఆదేశించారు. తర్వాత స్థానిక జీఎం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణకు కృషి చేసిన ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు యాట ఓదెలు, ప్రధాన కార్యదర్శి గంగారపు లింగామూర్తి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి రాంచందర్, చీఫ్ అడ్వజర్ పులి మోహన్‌ను సీఎండీ సన్మానించారు. ఇక్కడ ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్, రక్షణ జీఎం కేహెచ్‌ఎన్ గుప్తా, క్వాలిటీ జీఎం డీ బైద్య, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, ఓసీపీ 5 ప్రాజెక్టు ఆఫీసర్ కే చంద్రశేఖర్, ఏసీఎంవో కిరణ్‌రాజ్‌కుమార్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, అధికారులు డీవీ రావు, ఆంజనేయప్రసాద్, ఆంజనేయులు, వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, మేనేజర్లు రమేశ్‌బాబు, అనిల్ గబాలే, మల్లేశ్, గుర్తింపు సంఘం నాయకులు స్వామి, మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోశం, సీనియర్ పీవో హన్మంతరావు, అసోసియేషన్ నాయకులు జనగామ నర్సయ్య, ఉమేందర్ ఉన్నారు.

ఆర్జీ-2 పరియాలో పర్యటన

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 13: ఆర్జీ-2 ఓసీపీ-3 కృషి భవన్‌లో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్‌వీ సూర్యనారాయణ, డైరెక్టర్ పీపీ వెంకటేశ్వర్లుతో కలిసి సీఎండీ బలరాం నాయక్ ఉద్యోగులతో సమావేశమయ్యార